COMMUNIST PARTY OF INDIA (MARXIST)
ANDHRA PRADESH COMMITTEE
H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

ప్రచురణార్థం/ప్రసారార్థం :

విజయవాడ,
తేది : 8 ఏప్రిల్, 2022.

**విద్యుత్ కోతలు, పవర్ హాలిడే ఆపాలి.**

**ప్రత్యామ్నాయ పద్ధతులు చేపట్టి విద్యుత్ అందించాలి.**

రాష్ట్రంలో గత కొద్ది రోజులుగా విచక్షణారహితంగా విధిస్తున్న విద్యుత్ కోతలతో వ్యవసాయ రంగం, పరిశ్రమలపై తీవ్ర ప్రభావం పడింది. ఈ సమస్యను పరిష్కరించక పోగా ప్రభుత్వం తాజాగా వారానికి ఒకరోజు పరిశ్రమలకు పవర్ హాలిడే ప్రకటించడం, వ్యవసాయ విద్యుత్ సరఫరా అధికారికంగా 9 గంటల నుండి 7 గంటలకు కుదించడం వంటి చర్యలతో మరింత తీవ్రమైన పరిస్థితులు ఏర్పడ్డాయి. ఆచరణలో వ్యవసాయానికి ఇప్పటికే అనేక గంటలు కోత విధిస్తున్నారు. పలు ప్రాంతాలలో వివిధ రకాల పంటలు చేతికొచ్చే సమయంలో రైతులు విలవిల్లాడుతున్నారు. కరోనాతో ఇప్పటికే దెబ్బతిన్న పరిశ్రమలకు విద్యుత్ కోతలు మరింత హాని చేస్తాయి. కార్మికుల ఉపాధి పైన తీవ్ర ప్రభావం చూపుతుంది. అసంఘటిత రంగం అతలాకుతలం అవుతుంది. పరీక్షల సీజన్‌లో విద్యుత్ కోతలతో విద్యార్థులు, వేసవిలో కోతలతో ఉక్కపోత, మంచి నీటి ఎద్దడితో ప్రజలు అల్లాడుతున్నారు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విధానాలు ఈ కోతలకు, విద్యుత్ సంక్షోభానికి కారణం. రాష్ట్ర ప్రభుత్వం ముందస్తు ప్రణాళికలు లేకపోవడం, ప్రభుత్వ విద్యుత్ రంగ సంస్థలను నిర్వీర్యం చేయటం ఈనాటి దుస్థితికి కారణం. మరోవైపు కేంద్ర ప్రభుత్వం విద్యుత్ సంస్కరణల పేరుతో కార్పొరేట్ సంస్థలకు విద్యుత్ రంగాన్ని ధారాదత్తం చేసి ప్రభుత్వ రంగాన్ని నాశనం చేస్తున్నాయి. కేంద్రం పెత్తనం చేస్తూ రాష్ట్రాలు ఎదుర్కొంటున్న సమస్యలను పట్టించుకోవటం లేదు. ఈ విధానాలు మారాలి.

తక్షణమే కేంద్ర ప్రభుత్వం సెంట్రల్ పూల్ నుండి అదనపు విద్యుత్ కేటాయించాలి. విద్యుత్ ఉత్పత్తికి అవసరమైన బొగ్గు, కేజి బేసిన్ నుండి సహజవాయువు కేటాయించాలి. అన్ని విధాలా తోడ్పడాలి. రాష్ట్ర ప్రభుత్వం నిర్దిష్ట ప్రత్యామ్నాయ మార్గాల్లో విద్యుత్ సరఫరా మెరుగుపరచాలి. విద్యుత్ చార్జీలను పెంచి ప్రజలపై భారాలు ఆపి, విద్యుత్ సమస్యలను పరిష్కరించడంపై దృష్టిపెట్టాలి. కేంద్రం పైన ఒత్తిడి చేయాలి.

**(వి.శ్రీనివాసరావు)**
రాష్ట్ర కార్యదర్శి